నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

ఉత్కంఠ భరితంగా...

ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- తేలని లెక్క.. అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు
- ఇదేంది గురువా.. చెల్లని 494 ఓట్లు
- లెక్కింపునకు భారీ పోలీసు బందోవస్తు



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ ,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అర్జల బావి వద్ద ఉన్న గోదాంలో ఉత్కంఠ భరితంగా సాగింది. ఉదయం 7గంటలకు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, పర్యావరణ ,అటవీ,సైన్స్ టెక్నాలజీ శాఖ అహ్మద్ నదీమ్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో



పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేశారు.

లెక్కింపు జరిగింది ఇలా...

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో పోలైన ఓట్లు 24139 ఓట్లను లెక్కించడానికి 25 టేబుల్స్‌ను ఏర్పాటు చేశారు .జరుగుతుంది ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.మొత్తం 150 మంది సిబ్బంది టేబుళ్ల పై కౌంటింగ్ కోసం ఉండగా, మరో 200 మంది సిబ్బంది కౌంటింగ్ సమయంలో సహకరించేందుకు ఉన్న ఏర్పాటు చేశారు. మొత్తం(350)మంది సిబ్బంది ఓట్ల లెక్కింపులో పాల్గొన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు 3 దశలలో జరిగింది . మొదటి దశలో రో- ఆఫీసర్ల ద్వారా బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్ల అకౌంట్ తో సహా స్ట్రాంగ్ రూమ్ నుండి టేబుల్స్ మీదికి తీసుకొచ్చారు. బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్ నుండి వచ్చిన తర్వాత కౌంటింగ్ స్టాఫ్ బాలెట్ బాక్స్ లను కౌంటింగ్ ఏజెంట్లకు చూయించి వాటికి సీలు ఉన్న సంగతిని చూపించి ప్రారంభించారు. ఆ తర్వాత ఏజెంట్ల ఎదురుగా సీలు ఓపెన్ చేసి బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలను ట్రేలలో వేశారు. బ్యాలెట్ పత్రాలను ఫారం- 16 ద్వారా సరి చూశారు. బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలు బ్యాలెట్ పేపర్ అకౌంట్ తో ట్యాలి అయిన తర్వాత కౌంటింగ్ ఏజెంట్ల సంతకం తీసుకున్నారు. ఆ తర్వాత 25 బ్యాలెట్లు కలిపి ఒక బండిల్ గా కట్టారు బండిళ్లుగా కట్టిన బ్యాలెట్ పేపర్లను ఆర్ఓ టేబుల్ వద్ద ఉన్న ట్యాబులేషన్ టీముకు పంపించారు. ట్యాబులేషన్ టీము పరిశీలన అనంతరం బ్యాలెట్ పేపర్లను సరైన విధంగా మిక్స్ చేశారు. ఈ ప్రక్రియ 8 బ్యాచులు గా జరిగింది.. 25ఐ 8 క్ష200 పోలింగ్ కేంద్రాలు వారిగా సిద్ధం చేశారు.రెండవ దశలో ప్రారంభ కౌంటింగ్ ముగిసిన తర్వాత డ్రం ఇన్చార్జీలు ఒక్కో టేబుల్ కు వెయ్యి బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కోసం పంపిణీ చేశారు. మొదటి రౌండులో ప్రాధాన్యత ఓట్లు మాత్రం అభ్యర్థుల వారిగా లెక్కించారు.ఈ రౌండ్ లోనే చెల్లిన, చెల్లని ఓట్లను లెక్కించి గుర్తించారు. మొదటి విడత ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత 25 బండళు గా అభ్యర్థుల వారీగా కట్టారు. చెల్లని ఓట్లు అన్నింటిని ప్రత్యేక కవర్లో ఏర్పాటు చేశారు.

తేలని లెక్క.. అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



ఎన్నికకు కావలసిన యాభై శాతం ఓట్ల కోట మొదటి ప్రాధాన్యత ఓట్ల లో ఎవరికి కూడా దక్కలేదు. ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీ చేయగా. మొత్తం పోలైన ఓట్లు 24139 ఉండగా అందులో చెల్లని ఓట్లు 494 మినహాయించగా 11 8 21 గా రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి నిర్ధారించారు.నాలుగు గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. అందులో.అలుగుబెల్లి నర్సిరెడ్డి కి, 4820,పులి సరోత్తంరెడ్డి ,2289 శ్రీపాల్రెడ్డి పింగిళి, 603 ,పూల రవీందర్ 3115గాల్రెడ్డి హర్షవర్ధన్రెడ్డి,4437 ఎస్.సుందర్రాజు, 2040, డాక్టర్ కొలిపాకవెంకటస్వామి, 421, లింగిడి వెంకటేశ్వర్లు,15 అర్వస్వాతి, 19కంటె సాయన్న 04, పన్నాల గోపాల్రెడ్డి,24, ఏలె చంద్రమోహన్,100, చాలిక చంద్రశేఖర్,01, జంకిటి కైలాసం26, జి.శంకర్, 113 తలకోల పురుషోత్తం11రెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, 36 దామెరబాబురావు 128, బంక రాజు 07, మొత్తం పోలైన ఓట్లు 24135, మొత్తం అర్హత పొందిన ఓట్లు 23641 చల్లని ఓట్లు 494.రావలసిన కోటా 11821. ఎవరికి కూడా పూర్తిస్థాయి రాలేదు. దీంతో



ఎలిమినేషన్ ప్రక్రియ ప్రక్రియ చేపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.

ఇదేంది గురువా.. చెల్లని 494 ఓట్లు

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు వేసిన ఓట్లలో మొత్తం పోలైన ఓట్లు 24139 ఉండగా అందులో చెల్లని ఓట్లు 494 ఉన్నట్లు ఎన్నికల అధికారులు నిర్ధారించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 861 ఉండగా 2025లో జరిగిన ఎన్నికల్లో 494 మంది ఉపాధ్యాయులు ఓటు వేయడంలో సరైన పద్ధతి పాటించకపోవడంతో 494 ఓట్లను చెల్లనివి గుర్తించారు. సమాజాన్ని మార్చే శక్తి ఉన్న ఉపాధ్యాయులు సైతం కావాలనే. బ్యాలెట్ పత్రం పై సంతకాలు పెట్టడం, కవితలు రాయడం చేసి ఓట్లు వేశారు. అక్కడున్న సిబ్బంది ఓట్ల లెక్కింపు చేసే అధికారులు చర్చించుకున్నారు.

లెక్కింపునకు భారీ బందోవస్తు

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో 530 మంది పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

సీపీఐ(ఎం) నాయకులు కొత్త అశోక్‌కు నివాళులు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణంలోని 20వ వార్డు సీపీఐ(ఎం) శాఖ సభ్యులు కొత్త అశోక్ ప్రమాదవశాత్తు మరణించడం తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం భవన నిర్మాణ పనులలో భాగంగా ఫ్లంబర్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించాడు. ఆయన భౌతికకాయాన్ని సోమవారం సుధాకర్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ తన పని తాను చేసుకుంటూ ప్రజా సమస్యలపై, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని తెలిపారు. చిన్నతనంలోనే డీవైఎఫ్ఐ, కల్లుగీత కార్మిక సంఘంలో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాడని కొనియాడారు. వారి కుటుంబానికి తీవ్ర సంతాప సానుభూతిని తెలిపారు. అశోక్ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని అన్నారు. 20వ వార్డు మాజీ కౌన్సిలర్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీంలి మాట్లాడుతూ నిరంతరం వార్డులో కార్మికులు కష్టజీవుల హక్కుల కోసం పనిచేసేవారని అన్నారు. అశోక్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, దండంపల్లి సరోజ, బూతం ఆరుణ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి అకిటి లింగమ్మ, శాఖ సభ్యులు పాక మల్లయ్య మన్నే శంకర్, నోముల యాదయ్య, ఆళ్ల బసవయ్య దోరపల్లి సైదులు గడగోజు శ్రీనివాసాచారి, కొత్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ-నకిరేకల్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన నకిరేకల్ పట్టణంలోని బైపాస్‌లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన నల్లగొండ ప్రభు (25), పులగుజ్జు వైష్ణవి (24) ఇద్దరూ బైక్ పై చెరువుగట్టు నుంచి నకిరేకల్ మీదుగా సూర్యాపేటకు వెళ్తున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున ఐదున్నర గంటలకు నకిరేకల్ బైపాస్ లోని తాటికల్ ప్లై ఓవర్ వద్ద గుర్తు తెలియని వాహనం వీరి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ లచ్చిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మృతుని తల్లి ఫిర్యాదు మేరకు మృతదేహాలను నల్గొండ ఫోరెన్సిక్ పరీక్షల కోసం నల్గొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. ఇరువురి మృతుల బంధువులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్య



నవతెలంగాణ-కట్టంగూర్

గ్రామాల్లో పన్ను బకాయిలను వంద శాతం వసూలు చేసే లక్ష్యంతో పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్య ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూలు, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీలో అన్ని రకాల పన్ను బకాయిలను విధిగా వసూలు చేసేందుకుప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.నెలాఖరులోగా బకాయిలు లేకుండా వసూళ్ల చేయాలని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో నల్లగొండ డివిజన్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు, ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల చలపతి పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుత వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక చేసుకొని తాగు నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాల్లో మున్సిపాల్టీల్లో ప్రజాప్రతినిధులు లేరని అధికారులే ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని దానివల్ల తాగు నీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే దూరపు ప్రాంతాలకు వెళ్లి గ్రామీణ ప్రజలు తాగునీటిని తెచ్చుకుంటున్నారని మున్సిపాలిటీలో మంచినీరు కొనుక్కుని తాగుతున్నారని తెలిపారు. అన్ని గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను వెంటనే శుభ్రపరచి నీటితో నింపాలన్నారు. పెండింగ్లో ఉన్న తాగునీటి పైపులై మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉదయం సాయంత్రం వేళలో మంచినీరు తాగునీరు అందే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతుందని ఉదయం సాయంత్రం వేళలో మంచినీరు అందించడంతోపాటు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, వినోద్ నాయక్, ఆయూబ్, అంజాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

పట్టాలున్న లబ్దిదారులకు భూమి అప్పగించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం 2006 వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ప్రభుత్వ భూమిని సేకరించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఇండ్ల స్థలాలు అప్పగించిందన్నారు. తర్వాత వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం అట్టి భూమిలో పల్లె ప్రకృతి వనం కట్టి పేదలకు అన్యాయం చేసిందన్నారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలో సర్వే నెంబర్ 677,678, 679 లో 2006 సంవత్సరం లో కేటాయించిన ఇండ్ల స్థలాలకు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో 47 మంది పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలము భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆ భూమిలో గుడిసెలు వేయించి పేదలతో నివాసముండే విధంగా పోరాడుతామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న నెలకు 2500/-రూపాయలు వెంటనే ఇవ్వాలని కోరారు. మహిళలను లక్ష అధికారులు చేస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మహిళకు 10 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి సుల్తానా,చిలకమ్మా మలింగమ్మ, శంకరయ్య, శ్రీదేవి, వెలుగు రామాంజనేయులు, వెలుగు ముఖేష్, వెలుగు నరసింహ, వెలుగు రవి,నెలగొండ రాశి రాసి రామలింగమ్మ, నాగార్జున ధనమ్మ, శంకరయ్య పాల్గొన్నారు.

విద్యతోపాటు ఉపాధి కల్పించేందుకు కృషి

- ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ



నవతెలంగాణ-మిర్యాలగూడ

తమ కళాశాలలో విద్యతోపాటు ఉపాధి కల్పించేందుకు తమవంతు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నామని స్థానిక విజేత డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ అన్నారు. సోమవారం న్యూలాండ్, ఎం ఎస్ ఎన్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "మెగా జాబ్ మేళా" ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నా కళాశాల విజేత డిగ్రీ పిజి కళాశాలఅని ప్రతి ఏటా పలు ప్రఖ్యాత పరిశ్రమల సౌజన్యంతో జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించి ఎంతమంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నేటి జాబ్ మేళాలో ప్రాతినిథ్యం వహించిన సంస్థల ప్రతినిధులు మధుసూధన్, గణేష్ లు జాబ్ మేళాలో పాల్గొన్న అభ్యర్థుల కు రిటన్ టెస్ట్,ఇంటర్వ్యూ లు నిర్వహించగా పాల్గొన్న 28 మంది అభ్యర్థులలో పదకొండు (11) మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపిక అయిన వారికి నియామక అందజేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

నిరుపేదలకు ఇండ్ల స్థలాలను యధావిధిగా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలోని అంతపేట గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998లో నిరుపేదలైన ఇండ్ల స్థలాలను సర్వే నెంబర్ 6/ఉ. 5.02,5 ఎకరాల రెండు గుంటలు 150 మందికి పట్టాలిచ్చి, స్థలం చూపించి లాక్కోవడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే వారిని గుర్తించి అక్కడి సమస్యలు పరిష్కారం చేసి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి సమస్యలు, సీసీ రోడ్డు సమస్య డ్రయినేజీ సమస్య అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ,150 మందికి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు తులసి సైదులు, రాచమల్లు వెంకట్‌రెడ్డి, దాసరి యాదయ్య, గొడ్డటి మల్లమ్మ, యాదయ్య, నరసింహ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సేవలకు సాంకేతిక వాహనం



నవతెలంగాణ-నిడమనూరు

ప్రజల అత్యవసర సేవలకు సాంకేతిక సేవలతో 108ను రూపొందించినట్లు జిల్లా 108ప్రోగ్రామింగ్ మేనేజర్ మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండలానికి మంజూరైనా 108నూతన వాహనాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అననంతరం మాట్లాడుతూ నూతన వాహనాన్ని కి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు వాహన సమాచారాన్ని ప్రజలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రమాద ఘటన స్థలానికి నిమిషాల వ్యవదిలో చేరుకునే వీలుగా వాహనాన్ని రూపొందించారని తెలిపారు. వాహనంలో ఐసీయు తరహాలో ఏమర్జెన్సీ పరికరాలను వాహనంలో అమర్చినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రమాద బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యాధునిక వైద్యం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో 108సిబ్బంది నల్లగంతుల యాదగిరి పైలెట్ గోవింద్ పాల్గొన్నారు.

భూములకు పట్టాలివ్వాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలో ఉన్న నిరుపేద రైతుల సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్,ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ల అశోక్ పాల్గొన్నారు.

రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాన-చిట్యాల

ఉప్పల్ మిని శిల్పారామంలో సోహన్ అకాడమీ నిర్వహించిన రోబోటిక్స్ ప్రదర్శనలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే అశ్విత,ఎం సంకీర్తన పాల్గొని స్మార్ట్ సిటీ మోడల్ ను తయారు చేసి ప్రదర్శించి సందర్శకులు నుంచి ప్రశంసలు అందుకున్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోణం శ్రీనివాస్ మార్గదర్శకంలో అకాడమీ శిక్షకుడు అజయ్ సహకారంతో విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ ఛాలెంజ్ ను పూర్తిచేసి విజేతలుగా నిలిచారు..సోహన్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమరగిరి సహదేవ్ విజేతలకు బహుమతి అందజేశారు.సోమవారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి మాధవి, ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్, ఏ పద్మజ,జి ఇందిరా,ఏ కవిత,ఎస్ సైదులు, సిహెచ్ ప్రసన్న, సిహెచ్ శంకర్, ఎండి సాదిక్, ఎం జానకి, ఎం సౌమ్య, తిరుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి కపుల్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నకిరేకల్

వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెందిన సల్ల శ్రావణి కొడుకు నవనీత్ తిల్లి అనే వ్యాధితో బాధపడుతున్నారు. రోడ్డుపై చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం వేణు మిల్ స్టోర్స్ యజమాని బ్రహ్మదేవర వేణు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలకుంట్ల రాజు, ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీకాకుళ్ళ వెంకన్న, చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, సభ్యులు ఉప్పల సంతోష్, బండారు వేణుగోపాల్, గోలి పద్మ, బ్రహ్మదేవర శ్రీను, బ్రహ్మదేవర కళావతి పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో పది నిమిషాల సడలింపు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఇంటర్మీడియట్‌లో 10నిమిషాల నిబంధనలకు సడలింపు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్యను కలిసి ఆయన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులకు పెనుభారంగా మారనున్నందన్నారు. గ్రామీణ విద్యార్థులకు సకాలంలో బస్సులు అందకపోవడం, పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య వల్ల విద్యార్థులు సమయానికి హాజరు కాలేని పరిస్థితితులు ఉంటాయన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని పది నిమిషాల సడలింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బూర శ్రీనివాస్‌గౌడ్, బండి నరేష్, చంద్రమోహన్‌రాయ్, గోదా రవీందర్ తదితరులు ఉన్నారు.

గీత కార్మికునికి గాయాలు

- పరామర్శించిన గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని పాతర్ల పహాడ్ గ్రామానికి చెందిన బత్తుల రమేష్(45) గీత కార్మికుడు సోమవారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు గుది జారీ కింద పడటం వల్ల బలమైన దెబ్బలు తగిలాయి. దీంతో పక్కన ఉన్న తోటి గీత కార్మికుల సహాయంతో వెంటనే ఆటో ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అతనిని గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు హాస్పిటల్‌కి వెళ్లి వారిని పరామర్శిచి తక్షణమే ప్రభుత్వం నుండి అతనికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని. బీసీ కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం రూ.25000 ఇచ్చి పేద గీత కార్మికుని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్బుగాని బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ పాల్గొన్నారు.

గవర్నర్ దత్తాత్రేయను కలిసిన యువకులు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని సోమవారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన యువకులు హైద్రాబాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పిల్లలమర్రి దేవాలయాల అభివృద్ధి చేయాలని కోరారు. ముందుగా శివాలయాల చిత్రపటాన్ని బహూకరించారు. అవకాశం చూసుకుని పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో రాపర్తి మహేష్ కుమార్, దాసరి శంకర్, దాసరి రమేష్, దుబ్బాక యల్లం రాజు, వల్లాల రోహిత్, రాయల సైదులు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం



- రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి
- వామపక్షాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తాం
- ఎస్ఎల్‌బీసీ కార్మికుల ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం
- సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా విస్తతస్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా విస్తతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధుల కేటాయింపులో మొండిచేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రైల్వే కోచ్‌లకు నిధులు కేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్‌లో మొండిచేయి చూపారని అన్నారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌ను పున:సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా కొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఎస్ఎల్‌బీసీ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారు ఇలా ప్రమాదాలకు గురికావడం బాధాకరమన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పని చేస్తామన్నారు. వామపక్షాలు, సామాజిక సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.



రైతాంగ సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు భరోసా రైతులందరికీ అందించాలని కోరారు. తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎండిపోయిన వరిపంటకు ఎక్కరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా క్వింటాకు రూ.12 వేలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

6 గ్యారంటీలను అమలు చేయాలి: రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రేషన్ కార్డులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. వద్దులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెంచుతామన్న పించన్లు నేటికీ పెంచలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి నెల మొత్తం ఉద్యమాలు చేస్తామన్నారు. అంతకుముందు జిల్లా విస్తతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు బాబు సాబ్ ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తతస్థాయి స్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

కదంతొక్కిన ఎర్రదండు.. జాన్ వెస్లీకి ఘన స్వాగతం

పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారిగా సూర్యాపేటకు వచ్చిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కొత్త బస్టాండ్ వద్ద నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. వందలాది మోటార్ సైకిల్‌తో సూర్యాపేట పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన భారీ ప్రదర్శనలో వేలాది మంది సీపీఐ(ఎం) శ్రేణులు కదం తొక్కారు. ఎర్రజెండాల రెపరెపల మధ్య బాణాసంచా భారీ ఎత్తున కాల్చుతూ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కుడకుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి కొత్త బస్టాండ్ మీదిగా శంకర్ విలాస్ సెంటర్, పాత వ్యవసాయ మార్కెట్, పోస్ట్ ఆఫీస్ మీదుగా పులా సెంటర్ నుండి జమ్మిగడ్డ మీదుగా సుమంగళి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పలు కూడళ్లలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతి రావు పూలే విగ్రహాలకు జాన్ వెస్లీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన పార్టీ జిల్లా విస్తతస్థాయి సమావేశంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద జెండాలను ప్రదర్శన ముందుఉంచారు. రెండు, మూడు కిలో మీటర్ల వరకు ఎర్రదండు కవాతు తొక్కింది. ప్రదర్శనకు ముందు భాగాన జాన్ వెస్లీ, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, మల్లు నాగార్జున రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితర నాయకులు నడిచారు. సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులు, రైతుకూలీలు, గ్రామీణ పేదలు, వివిధ రంగాల్లో పనిచేసే కష్టజీవులు ఎర్రజెండాల్ని చేతబూని జోరుగా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎర్రజెండా రెపరెపలతో సాగిన భారీ బైక్ ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం పార్టీ ప్రజాసంఘాలు, వివిధ మండల కమిటీలు జాన్ వెస్లీని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సలీమా ఇటీవల అనారోగ్య పారిన పడి పూర్తిగా దివ్యాంగురాలు అయిన విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ సోమవారం ఆమెను పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం చేసి తమ ఇద్దరు పిల్లలను విద్యాభ్యసన ఖర్చులు తన బాధ్యతగా తీసుకుంటానని భరోసా కల్పించారు. ఆమె కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వంటి సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి , మండల నాయకులు ప జిల్లా అశోక రెడ్డి పాల్వాయి నాగరాజు బంటు బద్రి బొడ్డుపల్లి అంజయ్య తదితరుల పాల్గొన్నారు.



కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మ

నవతెలంగాణ-కోదాడటౌన్

గ్రామసభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మా అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో కౌలు రైతుల సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణతో కలిసి రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించకపోవడంతో ప్రభుత్వ అందించిన బోనస్ డబ్బులు కౌలు రైతులకు దక్కలేదని ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని వారి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలను కౌలు రైతులను గుర్తించి వారికి అందజేయాలన్నారు. మార్చి 10న దేశవ్యాప్తంగా జరిగే ధర్నా కార్యక్రమానికి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లు ప్రసాద్, జక్కుల రామారావు, బానోతు నెహ్రూ, బండమీది వెంకన్న, బెజవాడ వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, పాపిరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ

- అల్ నూర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రతి ఏడాదీ రంజాన్ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద కుటుంబాలకు రేషన్ కిట్లను అందజేస్తున్నామని అల్ నూర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇద్రిస్ అలీ సాహెబ్ అన్నారు. సోమవారం స్థానిక చిన్న మజీద్ వద్ద హాఫిజ్ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా అత్తార్ సాహెబ్ ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 60 మంది నిరు పేదలకు రంజాన్ రేషన్ కిట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఒక్కో కిట్ విలువ రూ.3,000 ఉంటుందని తెలిపారు. మానవ సేవే మతానికి అసలైన సందేశమని, నిస్వార్థంగా సేవ చేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాఫిజ్ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా అత్తార్ సాహెబ్,మౌలానా షహీద్, ఎమ్‌డిఓ ఫసియుద్దీన్ సాహెబ్, హాఫిజ్ బాసిద్ సాహెబ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రేషన్ కిట్లను లబ్దిదారులకు అందజేశారు. ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాసాలను సులభతరం చేసేందుకు ఈ రేషన్ కిట్లు సహాయపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నాగారం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే విస్తృత స్థాయి సమావేశానికి సీపీఐ(ఎం) నాగారం మండల నాయకులు సోమవారం తరలి వెళ్లారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే విస్తృత స్థాయి సమావేశానికి సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తరలి వెళ్లిన వారిలో జి వెంకటేశ్వర్లు పుల్లయ్య ప్రమీల వెంకన్న సోమనారాయణ మల్లయ్య తదితరులు ఉన్నారు.

దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత



నవతెలంగాణ-సూర్యాపేట

దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం స్థానిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంభాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ఠ సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు కళాన్యాసం, కళా హెూమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏబీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్‌తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మునగాల

సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని మునగాల ఎస్.ఐ.బి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం సైబర్ నేరాలు మోసాల గురించి నవతెలంగా ణతో మాట్లాడారు.ఇప్పటికే పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ పాఠశాలల్లో సైబర్ నేరాలు ఆన్ లైన్ మోసాల పట్ల వి ద్యార్థులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించామని చెప్పారు. అపరిచితుల నుంచి వచ్చే ఎ స్ఎంఎస్. ఈ మెయిల్. వాట్సాప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేయరాదని సూచించారు. అలా చేస్తే మొబైల్ లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతిలోకి పోతుందని గుర్తుచేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఇన్ స్టాగ్రామ్. వాట్సాప్. ఫేస్ బుక్ లాంటి సామాజి క మాధ్యమాల్లో పరిచియం లేని వ్యక్తులతో చాటింగ్ లు చేయరా దని హెచ్చరించారు.కొత్త నెంబర్ ల నుంచి ఫోన్ వస్తే జాగ్రత్తగా వుండాలన్నారు.బ్యాంకు నుంచి



ఫోన్ చేస్తున్నామని ఎటిఎం బ్లాక్ అయిందని ఓపిటి నెంబర్ చెప్పా లని కాల్స్ వస్తే స్పందించరాదని గుర్తు చేశారు. ఉచితాలను నమ్మి మోసపోవద్దని చెప్పారు.విద్యార్థినులు మహిళలను ఎవరైనా ఆక తాయిలు వేదిస్తే డయల్ 100 లే దా 1936 నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. ర్యాగింగ్, మత్తు పదార్థాల పట్ల పూర్తి అవగాహన కలిగి వుండాలని సూచించారు.

లక్షల్లో జీతాలు.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం



- అధ్వానంగా తుంగతుర్తిలోని గిరిజన గురుకుల పాఠశాల,కళాశాల
- పెంచిన మెస్ బిల్లుల ప్రకారం మెనూ పెట్టని వైనం
- 36 మంది ఉపాధ్యాయులకు.. ప్రార్థనకు 5గురే హాజరు
- ఉపాధ్యాయుల తీరుపట్ల ఎమ్మెల్యే సామేలు ఆగ్రహం
- కలెక్టర్‌తో పాటు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజంలో తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. ఒక విద్యార్థి భావితరాలకు మార్గ నిర్దేశకులుగా నిలబడాలంటే అది ఉపాధ్యాయులతోనే సాధ్యం. కానీ గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన గురుకులంలో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి



అధ్వానంగా మారిందని చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారు. ప్రతి నెల లక్షల రూపాయలు వేతనం తీసుకుంటూ చదువు చెప్పక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఏకంగా పాఠశాల, కళాశాల విధులను నిర్వర్తించాల్సిన ప్రిన్సిపాల్ ఎక్కడో దూరంగా ఉన్నా ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్లో రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ డిప్యూటేషన్‌పై తుంగతుర్తిలో విధులు నిర్వర్తిస్తూ చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. మరోవైపు పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజనం అందడం లేదు. ఇట్టి విషయాలు తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై అక్కడ ఉన్న పరిస్థితులను చూసి నివ్వెరపోయారు.

వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో దాదాపుగా 600 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. వీరి యోగక్షేమాలతో పాటు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ నెలలో ఒకటి రెండు సార్లు విధులకు హాజరై తరచుగా డుమ్మాలు కొడుతున్నారు. ప్రిన్సిపాల్ అయితే ఏకంగా 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ గిరిజన గురుకులంలో రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ డిప్యూటేషన్‌పై తుంగతుర్తిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమె మొక్కుబడిగా నెలలో ఒకటి రెండు సార్లు పాఠశాల విధులకు హాజరవుతూ పాఠశాలను భ్రష్టు పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో మిగతా సిబ్బంది కళాశాల, పాఠశాల స్థాయి బోధించే ఉపాధ్యాయులు కూడా ఆమె బాటన నడుస్తూ చుట్టపు చూపుగా వస్తు విధులు నిర్వర్తిస్తున్నారు. మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాస్మోటిక్ మేస్చార్జీలు పెంచారు, కానీ ఈ పాఠశాలలో అందుకు అనుగుణంగా భోజనం అందడం లేదు. ఇవన్నీ విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు పాఠశాల,కళాశాల ప్రార్థన సమయానికి సందర్శించి అక్కడ ఉన్న విషయాలు తెలుసుకొని నివ్వెర పోయారు. 36 మంది ఉపాధ్యాయులు ఉండవలసిన పాఠశాలలో కేవలం ఐదుగురు మాత్రమే పాఠశాల విధులకు సమయానికి హాజరు కావడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పరీక్షల ముందు ఉపాధ్యాయులు గైర్హాజరైతే విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఏ విధంగా అందుతుందని ప్రశ్నించారు? ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తిస్తూ, ఇష్టారీతిన ప్రవర్తించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వీరందరిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత కలెక్టర్‌కు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్‌సిఓకు, సంబంధిత గిరిజన సొసైటీ అధికారులకు తన ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిలో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను హైదరాబాదు నుండి ఉదయం 8 గంటలకు పాఠశాలను సందర్శించినట్టు తెలిపారు. ప్రార్థన సమయంలో 36 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. సంబంధిత ప్రిన్సిపాల్ దూరంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ గిరిజన పాఠశాలలో పనిచేస్తూ ఇక్కడ ప్రిన్సిపాల్‌గా డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తూ చుట్టపుచూపుగా వచ్చిపోతుందని తెలిపారు. సిబ్బంది సైతం విధులకు డుమ్మాలు కొడుతున్నారని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన పాఠశాల సిబ్బంది విధులకు గైర్హాజరవుతూ పాఠశాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. పెంచిన ధరలకు అనుగుణంగా మెనూ పాటించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వీరిపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొని అందరిని సస్పెండ్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్రస్థాయి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

పాఠశాలను సందర్శించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్



తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేలు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు పాఠశాలకు ఉపాధ్యాయులు గైర్హాజరు కావడంతో ఫోన్లో సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాలను సందర్శించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు తెలిపారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామీణ కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని గ్రామీణ కళాకారుల వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులుగౌడ్ కోరారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రామీణకళల పరిరక్షణ సేవా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా గ్యార కృష్ణ, ఉపాధ్యక్షులుగా పాశంరామరాజు, ప్రధానకార్యదర్శిగా బడుగు బాలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ కళాకారులకు ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు వర్తింపచేసి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎరుకల మల్లేశ్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, దొడ్డి రాములు, చిట్టిపోలు వెంకటేశం, బొడిగె ప్రభాకర్‌గౌడ్, బత్తుల యాదయ్య పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలపరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా సోమవారం వివిధ నాయకులు, అధికారులుగా వేషధారణ గావించి ఒకరోజు స్వపరి పాలన కొనసాగించారు.విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులైన వేళ స్వపరిపాలన దినోత్సవం పలువుర్ని అలరించింది. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధనను అందించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారిగా గాయత్రి, ప్రధానోపాధ్యాయురాలుగా చందన పాత్రలను పోషించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మల జ్యోతి,ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, శ్రీశైలం, మంజుల, లక్ష్మణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యం, విద్యను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ హనుమంతరావు

- ఇస్కిల్లలో కలెక్టర్ పల్లె బాట
- ఎనిమిదో తరగతికి అనుమతి
- ప్రతి ఒక్కర్ని ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్
- కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో కలెక్టర్ హనుమంతరావు సోమవారం పల్లె బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి కలెక్టర్ హనుమంతరావు ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు గ్రామానికి చేరుకొని మండల స్థాయి అధికారులు అందరితో మాట్లాడారు.గ్రామంలో ఎన్ని విద్యుత్ పంపిణీ చేసే ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని ట్రాన్స్కో ఏఈని అడిగి తెలుసుకున్నారు.పీహెచ్‌సీ ఎక్కడుందని ఏఎన్ఎంలను, మెడికల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. బాలింతలు ఎంతమంది ఉన్నారని, అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఆయా శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించి, పెన్షన్, రేషన్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, సబ్సిడీ గ్యాస్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండ్లసత్తయ్య మెమోరియల్ నిర్మాణం చేసిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి



పరిశీలించారు.నూతన భవనం బాగుందని, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా బాగున్నాయని అభినందించారు. ఈ సందర్భంలో గ్రామంలో 7 వ తరగతి వరకే ఉన్నందున 8 వ తరగతి కావాలని గ్రామ ప్రజలు కోరగా కలెక్టర్ వెంటనే ఎంఈఓతో మాట్లాడి 8వ తరగతికి సంబంధించిన ప్రపోజల్స్ పంపించాలని ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని తెలిపారు. 8వ తరగతికి అనుమతి వచ్చినట్టేనని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయరాదని, గ్రామాన్ని నీటిగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామస్తుల అడిగిన అనేక సమస్యలను విని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కారం చూపారు.అనంతరం నర్సరీని సందర్శించి, మొక్కలను పరిశీలించారు. కొన్ని మొక్కలు సరిగా ఎదగకపోవడాన్ని చూసి ఎందుకు ఎదగడం లేదని, వాటికి తెగులు ఎందుకు సోకిందని, గ్రామంలో అన్ని బాగా చేసి ఈ నర్సరీని ఎందుకు చక్కగా నిర్వహించడం లేదని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. గ్రామస్తులు మా ఇంటికి రావాలని కలెక్టర్‌ను ఆప్యాయంగా ఆహ్వానించి, తమ సమస్యలను విన్నవించారు.మిషన్ భగీరథ నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని తెలిపారు. గ్రామానికి బస్సు రావడం లేదని కొందరు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తేగా ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి, డీపీఓ సునంద, డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, తహసీల్దార్ సి.లాల్ బహుదూర్,డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దీన్‌దయాల్, పీఆర్ ఏఈ గాలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఆశిష్ రాఘవ, ఆర్అండ్‌బీ ఏఈ బోడనవీన్, ఐబీ ఏఈ సంతోష్‌కుమార్, సీడీపీఓ వెంకటరమణ, అంగన్వాడీ సూపర్వైజర్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎండి ఎజాజ్‌అలీఖాన్, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్, ఏపీఓ వెంకన్న, ఏపీఎం రాంప్రసాద్, ఏఈఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





బొల్లేపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమికఆరోగ్యకేంద్రాల్లో జరుగుతున్న ప్రపంచ వినికిడి దినోత్సవం అవగాహనా సదస్సు సందర్భంగా బొల్లేపల్లి పీహెచ్‌సీలో ప్రజలకు అవగాహన కల్పించారు.వినికిడికి సంబంధించిన సాధనాల గురించి వివరించారు.జన ఔషధవారోత్సవాల సందర్భంగా జనరిక్ మందులపై రోగులకు బ్రాండెడ్‌మందుల కన్నా తక్కువ ధరలకు జనఔషధ మందులు దొరుకుతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పల్లె దవాఖానలో కూడా జనరిక్ ఔషధ వారోత్సవాల సందర్భంగా రోగులకు జనరిక్ మందులు సరసమైన ధరలు లభ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళిమోహన్,సబిత, పర్యవేక్షక సిబ్బంది రమాదేవి, పుష్ప, జయంతి, స్వాతి, వసుధ, సురేష్‌కుమార్,రమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాలపరమేశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో మృతునితో చదువుకున్న చిన్ననాటి మిత్రులు వారి కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించారు. రూ.43వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలకమర్రి నర్సింహాచారి,అంబాల రమేష్, సుక్క ముత్యాలు,చాడకృష్ణ, మర్రి అశోక్,బాసని సైదులు, సల్ల పర్వతాలు, బుర్ర నరసింహ, చిలకమర్రి రవి కుమార్,పడిగంమహిపాల్, జోగు చంద్రశేఖర్, కసిరబోయిన సత్యనారాయణ, ఫైళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపోందించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

2024 ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో నియామకం కాబడిన 133 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల భువనగిరిలో సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలో, విద్యార్థులకు పాఠ్యాంశాలను ఎలా బోధించాలో, వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలు, రాసేవిధానం, నూతన విషయాలను నేర్చుకొని విద్యార్థులకు బోధించేవిధానం, డిజిటల్ కంటెంట్‌ను ఉపయోగించేవిధానం, ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసి, స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ వాడువిధానం, యుడైస్ వివరాల నమోదు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కే.సత్యనారాయణ హాజరై నూతనంగా నియమింపబడ్డ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ మూడు రోజుల్లో నేర్చుకున్న విషయాలను బోధనలో ఇనుమడింప చేయాలని సూచించారు.శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మాని టరింగ్ అధికారి జే.శ్రీనివాసులు, రిసోర్స్‌పర్సన్లు యాదిరెడ్డి, వెంకటేశ్వర్లు, సంధ్య, లావణ్య, లత, శ్రీశైలం, వెంకన్న, రహీం, ఉదయ్‌కుమార్, టెక్నికల్ పర్సన్ సునీల్ పాల్గొన్నారు.



దివ్యబాల విద్యాలయంలో స్వపరిపాలన , వీడ్కోలు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామశివారులోని దివ్యబాల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు స్వపరిపాలన, వీడ్కోలు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు రేవ ఎఫ్ఆర్ కాటరాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గురువులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ కాటచిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్య అవతారంలో నరసింహుడు

- మూడో రోజుకు చేరుకున్న గుట్ట బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మత్స్య అలంకారంలో నరసింహుడు ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం ఆలయంలో నిత్యారాధన అనంతరం లక్ష్మీ నరసింహని మత్స్య అలంకారంలో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు.లోక కల్యాణార్థం భగవానుడు అవతరించిన అవతారంలో మొదటిది మత్స్యఅవతారం అని అర్చకులు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా సాయంకాలం శేషవానంపై లక్ష్మీనరసింహస్వామి ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉత్సవాల్లో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఈవో ఏ .భాస్కరరావు, డీఈఓ భాస్కర్‌శర్మఏఈఓ గజ్వేల్ రఘు, సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ధార్మిక సాహిత్య సంగీత సభలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధార్మిక సాహిత్యసంగీత మహ సభలు ఉత్సాహంగా కొనసాగు తున్నాయి ఉదయం ఆరు గంటల



నుండి ఏడున్నర వరకు భజన నిర్వహించగా ఏడున్నర నుండి 8:00 వరకు మంగళవాయిద్యం ,8 గంటల నుండి 8:30 వరకు వైదికప్రార్థన 10 గంటల వరకు ఉపన్యాసం చేపట్టారు.10 గంటల నుండి 11:30 వరకు హరికథ సీతా కల్యాణం 11 నుండి 12 వరకు వయోలిన్ శాస్త్రీయసంగీతం,మధ్యాహ్నం కూచిపూడిత్యం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు సహస్రావధాన్ని గరికపాటి నరసింహారావుతో నృసింహ వైభవం అనే ఆధ్యాత్మిక ప్రవచనం చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నీలిమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు వైద్య శిబిరంలో దర్శనానికి వచ్చిన భక్తులు వైద్య సేవలు ఉపయోగించుకుంటున్నారు.

అడ్డగోలుగా ఇసుక అనుమతి, రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

మండలంలో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి అడ్డగోలు ఇసుక అనుమతి రవాణా విషయంపై రాజపేట గ్రామస్తులు సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు. గత నెల 23వ, తేదీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమయంలో 14 ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వడం, అగ్రికల్చర్ పేరున ఉన్న ట్రాక్టర్లకు కూడా అనుమతిస్తూ, నిబంధనలు పాటించని ఇసుక ట్రాక్టర్ల పై ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి నిర్లక్ష్య సమాధానం పై తెలియజేశారు. మరిన్ని రాజపేట మండలంలోని అక్రమాలపై ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.



జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం జెడ్పీడిప్యూటీ సీఈవో డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 2022-23,2023-24 సంవత్సరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రమోద్‌కుమార్, ఎంపీఓ కె.నరసింహారావు, సూపరింటెండెంట్ కే.శ్రీనివాస్‌రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ కే.నాగరాజు,జూనియర్ అసిస్టెంట్ పి.సిద్ధార్థ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- పంట నష్టాన్ని అంచనా వేయాలి
- రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జిల్లాలో అనావృష్టి కారణంగా కరువుఛాయలు ఏర్పడి పంటలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏఓ జగన్‌కు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జలాలు అడుగండిపోయి రబీ సీజన్‌లో బోర్లు,బావుల కింద వేలాది ఎకరాలు సాగు కాబడిన వరిపొలాలు ఎండిపోయి నెర్రెలు పట్టినవి వరిపంట పొట్టదశలో ఎండిపోయిందన్నారు.పశువులు,గొర్రెలు, మేకలను మేపుతున్నారని తెలిపారు.ఆరుగాలం కష్టపడి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డారన్నారు.. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టర్, అధికార యంత్రాంగం పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వం తీసుకొచ్చితీసుకొచ్చి వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారము ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మాసంలోనే ఎండలు తీవ్రం కావడంతో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గిపోయి బోర్లు, బావుల కింద సాగైనా వరి పంట ఎండిపోయిందని, రానున్న మార్చి ఏప్రిల్ నెలలో మరింత పంట ఎండిపోయే పరిస్థితులు దాపురించాయని అందుకు జిల్లాను కరువుప్రాంతగా ప్రకటించి ప్రభుత్వం ద్వారా కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రూ.25 వేల చొప్పున ఎకరానికి నష్టపరిహారం అందించాలని, మిర్చి, కూరగాయలు రైతులని ఆదుకోవాలని కోరారు.రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో నేటికీ జమ కాకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధికవడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని పేర్కొన్నారు.ఇంతలో ఎండిపోగా మిగిలిన ఆ కొద్దిపాటి వరిపంట మార్చి నెలలో వరికోతలు రానున్నందున రైతులు మరింత నష్టపోకుండా ఈ సీజన్‌లో త్వరగా వ్యవసాయ మార్కెట్‌కేంద్రాలను, కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వరి పంట రైతుల వారీగా, తలవారీగా నష్టాన్ని అంచనా వేసి కరువు పరిస్థితులను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,జిల్లా నాయకులు మచ్చ భాస్కర్, గడ్డమీది సోములు, పాండాల మైసయ్య, రంగాకొండల్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డిని కలిసి ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసినప్పటికీ రెండు నెలల నుంచి వేతనాలు అందడం లేదన్నారు.జిల్లాలో సస్పెండైన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు అధికారికంగా ఐడీ కార్డ్ జారీ చేయాలని కోరారు.ఉపాధి హామీ పనులపైన ఒక రోజు శిక్షణా కార్యక్రమం పెట్టి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకాలసిద్ధిరాజ్, జనరల్ సెక్రెటరీ బైరగోని రమేష్, కోశాధికారి జెర్రిపోతుల ఉపేందర్, రజిత, నర్సింహ పాల్గొన్నారు.

తైక్వాండో చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన మండల చిన్నారులు

నవతెలంగాణ-రామన్నపేట

హైదరాబాదులోని యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈనెల 1, 2వ తేదీలలో నిర్వహించిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మండలాన్ని చెందిన చిన్నారులు ప్రతిభను చాటారు. మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన పట్టేడ ఉపేందర్ కుమారుడు పట్టేడ దీక్షిత్ బాలుల క్యాడెట్ అండర్ 37కేజీల విభాగంలో కాంశ్యం పతకాన్ని సాధించగా, రామన్నపేట పట్టణానికి చెందిన సాల్వేరు లింగం కుమారుడు సాల్వేరు శ్రీజన్ వంజరి బాలుల సబ్ జూనియర్ అండర్ 23 కిలోల విభాగంలో కాంస్య పథకాన్ని, కామిశెట్టి రాంబాబు కుమార్తె కమిశెట్టి సాన్వి బాలికల జూనియర్ అండర్ 45 కిలోల విభాగంలో రజిత పథకాన్ని గెల్చుకున్నారు.



వారిని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ ప్రవీణ్‌కుమార్, సీనియర్ తైక్వాండో మాస్టర్ పి.సుధాకర్ ప్రత్యేకంగా అభినందించారని కోచ్ పి.ఫణింద్రకుమార్ సోమవారం పేర్కొన్నారు.

నేటి నుండి శ్రీగిరి సంకల్పసిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ, తేదీ మంగళవారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. 4వ, తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహి ంచేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ బ్రహ్మో త్సవాల సందర్భంగా విశేషసేవా కార్యక్రమాల రుసుములను వివరించారు. సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. వైదిక కార్యక్రమాలు నిర్వహణ మంగళగిరి నవీన్‌ఆచార్యు లచే కొనసాగనున్నట్లు సభ్యులు వివరించారు.



రేపటినుండి ఇంటర్ పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల ఐదు నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అధి కారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం 315, ద్వితీయ సంవత్సరం 276 మంది విద్యార్థులు పరీక్షలు రాయ బోతున్నారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రసూనాదేవి సోమన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉదయం 8:45 కంటే ముందే పరీక్షాకేంద్రంలోకి చేరుకోవాలని, పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గట్టిగుండ్ల వెంకన్న సోదరి సైదమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మల్లెబోయిన గోపమ్మ అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్ల అవకతవకల పైసర్వే

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చెన్నాయిపాలెం,క్రింది తండ గ్రామపంచాయతీల ఓట్ల అవకతవకలపై సోమవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారి నారాయణరెడ్డి, ఎంపీడీవో జగదీష్‌కుమార్ తోకలిసి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డులు పరిశీలించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ గ్రామంలో ఓటర్ లిస్టులో అవకతవకలు జరిగాయని,ఇటీవల సంబంధిత అధికారులను సస్పెండ్ చేశారు. ఈవిషయంపై పూర్తి విచారణ చేసి వివరాలను సేకరిస్తున్నామన్నారు.

అశ్రునయనాలతో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గణేష్ అంతిమయాత్ర



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా , హైదరాబాదులో ఒక ఆసుపత్రిలో ఆదివారం చికిత్స పొందుతూ మరణించగా , సోమవారం పట్టణంలోని పెద్దమ్మ వాడ లో ఉన్న నివాసం వద్ద సాయంత్రం వరకు మృతదేహాన్ని కడసారి చూపు కొరకు ఉంచారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ , బట్టుపల్లి అనురాధ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, దాసరి పాండు, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగ నరసింహులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ ,గడ్డం వెంకటేష్ కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. సాయంత్రం నివాసం వద్ద నుండి రంగనాయకుల గుడి, బొడ్రాయి, కొల నుపాక రోడ్డు, మీదుగా పెద్ద వాగు స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర, సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, ఆలేరు మండల పట్టణ, కమిటీల సభ్యులు, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల, పట్టణ కమిటీల సభ్యులు హాజరై అంతిమయాత్రలో అశ్రు నయనాలతో నివాళులర్పించి కడవరకు సాగారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ డీవైఎఫ్ఐ కమిటీలో భువనగిరి గణేష్ చురుకైన పాత్ర పోషించారన్నారు. నిర్మలమైన మనసని, స్వచ్ఛమైన వ్యక్తి అని, నిజాయితీ పరుడని కొనియాడారు. చేస్తున్న వృత్తిలో ఎనాడు డబ్బులు ఆశించకుండా పేదల పట్ల సానుకూల దృక్పథంతో ఉండేవాడని పేర్కొన్నారు. బోనగిరి గణేష్ మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ అరుణాంజలి ఘటిస్తున్నామన్నారు.డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి గణేషు జిల్లాలో యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పనిచేశాడన్నారు. ఆలేరు పట్టణ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులను క్రీడలలో ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం యువకులను సంఘటితం చేస్తూ క్రీడా పోటీలు నిర్వహించే వాడన్నారు. సేవా కార్యక్రమాలలో, పేద ప్రజల కష్టాలలో ముందుండి కొట్లాడే వాడని గుర్తు చేశారు. అంతిమయాత్రలో కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజ్, దాసరి పాండు,డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగ నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, దయ్యాల నరసింహ, మాయకృష్ణ , గడ్డం వెంకటేష్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఆలేరు మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఇర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లవ్డియా రాజు, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డె పోయిన వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, బాల సుగుణ ఫౌండేషన్ చైర్మన్ యేలుగుల కుమారస్వామి,కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్,సీపీఐ(ఎం)ఆలేరు మండల కమిటీ సభ్యులు మొరిగాడి రమేష్,సుదగాని సత్య రాజయ్య, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,చెక్క పరుశరాములు, ఘనగాని మల్లేశం, ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్, కాసుల నరేష్, మొరిగాడి మౌర్య పాల్గొన్నారు.



సీసీ రోడ్డు వేశారు...
మట్టి పోయడం విస్మరించారు

- మండల మొత్తం ఇదే పరిస్థితి
- అధికారుల పర్యవేక్షణ నామమాత్రం

నవతెలంగాణ-రామన్నపేట

ఏ పనికైనా అధికారుల పర్యవేక్షణ ముఖ్యం..అభివృద్ధి కార్యక్రమాలలో, నిర్మాణ రంగంలో అధికారుల సమక్షంలోనే పనులు నిర్వహించడం ఎంతో మేలు. కానీ ఆ విషయాన్ని అధికారులు విస్మరిస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ నిధులతో సీసీరోడ్లను నిర్మిస్తున్నారు. సంతోషం... స్వాగతీయం. కానీ మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో ఐదు, ఆరు మాసాల క్రితం ప్రభుత్వ పాఠశాల నుండి ఎస్సీ కాలనీ వరకు సీసీరోడ్డు నిర్మించారు. నేటి వరకు రోడ్డు ఇరువైపులా మట్టి వేయకపోవడంతో గ్రామవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు. సీసీరోడ్డు ఎత్తుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు, వృద్ధులు, పిల్లలు నడవడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.మండలంలోని ఇస్కిల్ల గ్రామ సందర్శనకు కలెక్టర్ హనుమంతరావు సోమవారం వచ్చి ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతున్న సందర్భంలో గ్రామానికి చెందిన పలువురు సీసీ రోడ్డు వేసి ఇరుపక్కల మట్టి పోయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే వారే లేరని కలెక్టర్‌కు మొర పెట్టుకోవడంతో స్పందించిన కలెక్టర్ పీఆర్ ఏఈ గాలయ్యను పిలిచి వెంటనే మట్టి పోయాలని, ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.









టాలెంట్ టెస్టులో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-మోత్కూర్

విద్యార్థిని విద్యార్థుల దాగివున్న ప్రతిభను గుర్తించటానికి ఎస్ఎల్బి ఒక చక్కని వేదిక అని, అది ఎంతో ఉపయోగపడుతుందని సెయింట్‌ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ పి.మరియన్న, కరస్పాండెంట్ పి.విజయ అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో పాఠశాలలో సైన్స్‌డే కార్యక్రమంలో భాగంగా చుక్క లక్ష్మీబాయమ్మ సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లో ర్యాంకులు పొందిన 150 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన 10వ ర్యాంకులు 20 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల్లో చుక్క లక్ష్మీ బాయమ్మ సైన్స్‌టాలెంట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్.చారి, మాజీ సర్పంచ్ బయ్యనిపిచ్చయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కరాటే పోటీల్లో 'శాంతినికేతన్' కు పతకాలు

:నవ తెలంగాణ- దామరచర్ల

పద మూడవ వ ఓపెన్ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్స్ క్యోరుగి మరియు పూంసే తైక్వాండో ఛాంపియన్షిప్ - 2025 పోటీలలో దామరచర్ల లోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 1,2 తేదీలలో జరిగిన ఈ పోటీలలో అండర్ 24 కేజీ కేటగిరీ లో గోలి దేవేంద్రనాథ్ రజత పతకం సాధించాడు. సబ్ జూనియర్ అండర్ 21 కేజీ కేటగిరీ లో కేశగొని జ్ఞానదీప్ కాంస్య పతకం , ఖండేల్వాం అనిల్ కుమార్ జోషి జూనియర్ అండర్ 73%ఎస్ట్ర% లో రజత పతకం సాధించారు.పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిమామేరి తోపాటు మాజీ సర్పంచ్ బంటు కిరణ్ లు సోమవారం అందరినీ అభినందించారు .వారు ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలి అన్నారు.

హాలియాలో పట్టపగలు దొంగల బీభత్సం

- మూడిండ్లలో చోరీ బంగారు, వెండి నగలు, నగదు అపహరణ

నవతెలంగాణ-హాలియా

హాలియా పట్టణంలో సోమవారం దొంగలు బీభత్సం సృష్టించారు. సాయి ప్రతాప్ నగర్‌లోని మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారు వెండి ఆభరణాలు నగదును చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలోవీరయ్య నగర్ లో నివాసముంటున్న రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి తుమ్మరు కోటి రామలింగయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో



ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 47.5 గ్రాముల బంగారు గొలుసు, ఉంగరాలను అపహరించుకుపోయారు. అదే ఇంటి పై న ఉన్న శాగం వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో 15 తులాల వెండి పట్టాలను రూ 10వేల నగదును అపహరించారు. ఇంటి పక్కన ఉన్న అలుగుబెల్లి ఇంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీ కోసం విఫల యత్నం చేశారు. బాధితులు పోలీస్ లకు సమాచారం అందించడంతో వెంటనే హాలియా ఎస్ఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. నల్గొండ నుంచి క్లూస్ టీం ను రంగంలోకి దించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవి రెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పేద విద్యార్థులకు బెడ్‌షీట్లు పంపిణీ

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని మిరియం అనాథ ఆశ్రమంలోని పేద విద్యార్థులకులయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు ఎనిగండ్ల లింగయ్య, బిఎం.నాయుడులు సోమవారం బెడ్‌షీట్లు, రగ్గులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకునే ఆపద్బాంధవుడిగా పేరొందిన విద్యావేత్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు 75వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి మిరియం ఆశ్రమంలోని చిన్నారులకు బెడ్‌షీట్లు, రగ్గులను అందించారని అన్నారు. కార్యక్రమంలో మొక్కపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజు, పాశం రవీందర్‌రెడ్డి, నీలా మోహన్‌రావు, గుండా రామారావు, అనంతరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తయ్య యాదవ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోమవారం నార్కట్ పల్లి మండల ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గండికోట లింగయ్య కుమారుని రిసెప్షన్లో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-చిట్యాల

ఉరుమడ్ల లో పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై వారు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వారికి ఇండ్ల స్థలాల కోసం 47 వ సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా, పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఈ ఇండ్ల స్థలాల భూమి లో కొంత బాగం పల్లె ప్రకృతి వనం కింద చెట్లు నాటగా, మిగతా భూమిలో పద్నాలుగు మంది కి గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, స్థలాలు చూపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పేదలను గుర్తించి ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ లపార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, గామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కురుపటి లింగయ్య,జనపాల శ్రీను,కొరబోయిన వెంకటేష్,జనపాల నర్సమ్మ,మారమ్మ, జనపాల సునీత,ఆవుల రేణుక, మమత, లక్ష్మిపాల్గొన్నారు.

భువనగిరి గణేశ్‌కు నివాళులర్పిస్తూ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ బ్రెయిన్ స్ట్రోక్తో ఆదివారం సాయంత్రం హైదరాబాదులో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, ఆలేరు పట్టణంలో సోమవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో యువకులు భారీఎత్తున తరలివచ్చారు.ఆలేరు పట్టణం ప్రధాన రహదారిపై జోహార్లర్పిస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చారు.మద్దతు తెలుపుతూ మాట్లాడారు.విప్లవ గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సహాయ కార్యదర్శి కొడే సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియారాజు,సీపీఐ(ఎం) నాయకులు మంగ నరసింహులు, దూపటి వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, జూకాంటి పౌల్,ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, మొరిగాడి అశోక్, ఘనగాని రాజు, చెన్నా రాజేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, ఎక్కాలదేవ్ భాస్కర్, సాయిని కళ్యాణ్,మాదాని నవీన్, రేగోటి ప్రశాంత్, గాడి పెళ్లి ప్రశాంత్, పూర్వ విద్యార్థులు, స్నేహితులు, యువకులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి

- ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నట్లు ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలో గల 2160 స్క్వేర్ మీటర్ల ఇండోర్ స్టేడియం ఫ్లోరింగ్ , 400 మీటర్ల ఎనిమిది వరుసల ట్రాక్‌ను సింథటిక్ ట్రాక్‌గా మార్చేందుకు ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థతో ఒప్పందం చేసినట్లు తెలిపారు. ఈ అధునాతన సింథటిక్ ట్రాక్ తో ఇండోర్ స్టేడియంలో వాలీబాల్, బాస్కెట్ బాల్, షటిల్, కబడ్డీ వంటి వివిధ రకాల క్రీడా అంశాలపై విద్యార్థులకు ట్రైనింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఈపిఐ ప్రతినిధులు నారాయన్ నాయక్ మాట్లాడుతూ రాబోవు విద్యా సంవత్సరంలో ఈ అధునాతన క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా హరీష్ కుమార్, ఆచార్య ఆకుల రవి, స్పెషల్ ఆఫీసర్ ఆచార్య సోమలింగం, ఈ పి ఐ, ఏజీఎం, డీజీఎం, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, కోఆర్డినేటర్, జాయింట్ సెక్రటరీలు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, డా చింత శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా పెరిగిన ఆస్పత్రి కార్మికుల వేతనాలు

- యూనియన్ కార్మికుల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో కాంట్రాక్ట్, ఎ కార్మిక నాయకత్వం మధ్య జరిగిన చర్చలో భాగంగా హాస్పిటల్ సానిటిగేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ వేతనాలు పెంచుటకు కాంట్రాక్టు ఒప్పుకున్నారు, ఈ సందర్భంగా ఏ ఐ టీయుసి నాయకులు సయీద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా కార్మికుల వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని అనేక మార్లు, అనేక పద్ధతుల్లో పోరాట ఫలితంగా ఈ రోజు వేతనాలు పెంచారన్నారు రాష్ట్రంలోనే గత 6, 7 నెలలుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదన్నారు. రాష్ట్రంలో అనేక హాస్పిటల్‌లో వేతనాలు ఇవ్వాలని కార్మికులు, అనేక ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. ఈ ఒప్పందం కూడా అక్టోబర్ మాసం వరకే అని తెలిపారు. పెరిగిన వేతనాలు మార్చి నెల నుండి అక్టోబర్ నెల వరకే అని ఆ తరువాత చర్చలతో కొత్త వేతనాలు అమల వుతాయని ఆయన తెలిపారు. చర్చలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను, నాగరాజు, సైదులు, కిషన్, శ్యామల, శాంతమ్మ, పర్వీన్,ఝాన్సి, సందీప్, జానకి రాముడు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ నిర్మాణం కొరకు రూ.50 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండాపురంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త ఆగమాటి రాంరెడ్డి, ఇటీవల మున్సిపాలిటీ పరిధి కొండాపురం 9 వార్డ్ ఏరియాలో మంచినీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి సోమవారం రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, కాంగ్రెస్ మండలనాయకులు పైళ్ల నర్సిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బిట్ల బాబు, కాంగ్రెస్ టౌన్‌నాయకులు కారుపోతుల వెంకన్నగౌడ్, నీల వెంకటేష్, బీసు శ్రీనివాస్, బీసు రవి,మన్నే వెంకటేష్, బీసు ప్రశాంత్,మన్నే సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

నవతెలంగాణ-మోత్కూర్

ప్రతి సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు ఎస్సై దొమ్మేటి నాగరాజు ఉమా రాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై, తల్లిదండ్రులు దొమ్మేటి కొండమ్మ మల్లయ్య ఎస్సై కూతురు, జైనీలకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రుగౌడ్, కమిటీ సభ్యులు పట్వారి అంజయ్య,బుర్ర యాదయ్య,బయ్యాని రాజు,ఉయ్యాల అంజయ్య,మర్రి ఆనంద్ ,కోమటి మత్యగిరి,భిక్షపతి,గుండు శ్రీను,అన్నేపు నరసింహ,సంతు, బందేలా రవి,శేఖర్ చారి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు

నవతెలంగాణ-కేతపల్లి

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రముఖ వైద్యులు డాక్టర్ బంగారు స్వాతి అన్నారు. సోమవారం మండలంలోని భీమవరం గ్రామంలో క్రీస్తు మహిమ చర్చ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను డాక్టర్ జానయ్య హాస్పిటల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బంగారు స్వాతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి వారికి కావలసిన మందులు కూడా ఉచితంగానే అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు మహిమ చర్చ్ పాస్టర్, కేతపల్లి మండలం ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ గుడపూరి జానయ్య , చర్చి కమిటీ సభ్యులు కడెం ప్రభాకర్, కడం పౌలు, తేజ, లత, మాధురి, హాస్పిటల్ సిబ్బంది ఈశ్వర్, వీరేంద్ర చారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీర్ల

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మంద రామ చంద్రయ్య కుటుంబాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పరామర్శించారు. రామచంద్రయ్య మృతి చెందడం బాధా కరమన్నారు. రైతులు ప్రజలందరూ ఆత్మ స్థైర్యంతో ఉండాలన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఆ పార్టీ మండలఅధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలోనూ రాణించాలి

- శ్రీ హిందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పనకంటి భాస్కరరావు
- శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-రామన్నపేట



డిగ్రీ తోనే ఆగిపోకుండా విద్యార్థులు ఉన్నత విద్యలోనూ రాణించాలని శ్రీ హిందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పనకంటి భాస్కరరావు సూచించారు. సోమవారం స్థానిక జేపీ ఫంక్షన్‌హాల్‌లో ఫైనలియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జీవితములో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీదేవి, చేపూరి సతీష్ కుమార్, దేవేందర్‌రావు, లింగస్వామి, శ్రీశైలం, జర్నలిజం ఫ్యాకల్టీ డాక్టర్ తిరుపతి, రిజ్వాన, ఉదయశ్రీ, శ్వేత, సయ్యద్, సునీల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డీజే....దువ్వాడ జగన్నాథం కాదండోయ్

- శ్రోతలకు హుషారు... భరించే వారికి బేజారు
- సంతోషానికా... అనారోగ్యానికి...
- శబ్దాలతో హోరెత్తుతున్న వీధులు

నవతెలంగాణ-నకిరేకల్



డీజే పేరు వింటేనే కుర్ర కారులో హుషారు రెక్కెత్తుతుంది. మధ్య వయసు వారు ఇదెక్కడి గోల రా బాబు అనుకుంటే... వృద్ధుల గుండెలు గుభేల్ మంటాయి. డీజే అంటే డిస్క్ జాకీ అని అర్థం. శ్రోతల కోసం రికార్డు చేసిన సంగీతాన్ని ఆడించే వ్యక్తిని డీజే అంటారు. 1943లో రేడియో డీజే జిమ్మీ సవిలే ఇంగ్లాండ్ ఓట్లీలోని లాయల్ ఆర్డర్ ఆఫ్ ఎన్షియంట్ షేపర్డ్స్ పై అంతస్తులో జరిగిన ఫంక్షన్ లో జాజ్ రికార్డులు ప్లే చేయడంతో మొట్టమొదటిసారిగా డీజే డ్యాన్స్ పార్టీ ప్రారంభమైంది. ఇక అప్పటినుండి డీజే మోత మోగుతూనే ఉంది. ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువైంది.

శ్రోతలకు హుషారు... భరించే వారికి బేజారు...
డీజే ఈ పేరు వింటేనే గుండె గుభేల్ మంటుంది

పెళ్లిళ్లు, పేరంటాలు, బర్త్డే పార్టీలు, ఏ చిన్నపాటి శుభకార్యం జరిగిన డిజె తప్పనిసరైనది. చివరికి ఆఖరి మజిలీకి సైతం డీజే వాడుతున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డీజే వాడిన వారికి సంతోషంగా ఉన్నా చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా మారింది వచ్చే శబ్దాలతో గుండెల్లో మోతలు మోగుతున్నాయి. ఇదేమని ప్రశ్నించిన వారికి నిరాశే ఎదురవుతుంది తప్ప డీజే శబ్దాన్ని బంద్ చేయిద్దామన్న ఆలోచన ఎవరికి రాకుండా పోతుంది.

సంతోష మొచ్చినా.... బాధొచ్చినా

ఒక ఇంట్లో జరిగే వివాహ శుభకార్యానికి ముందే ఫలానా ఖర్చు ఎంత.. ఫలానా ఖర్చు ఎంత.. అని లెక్కలు వేసుకుంటుంటారు. ఈ ఖర్చులలో డీజే ఖర్చు తప్పనిసరైంది. సంతోషం వచ్చిన బాధ వచ్చిన డీజే వాడుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి డీజే వాడటం వల్ల వాడిన వారికి సంతోషం. శబ్దం విన్న వారు అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి ఉంది. ఇదే విషయంపై రోజుకో మాదిరిగా పోలీసులకు ఫిర్యాదులు వస్తున్న ఏమి చేయలేని పరిస్థితి ఉంది. రహదారుల వెంబడి వాడుతున్న డీజే ప్రస్తుతం గ్రామాలలోని వీధి వీధులలో తిరుగుతున్నాయి. దీంతో చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తున్నా పట్టింపు లేదు.

శబ్దాలతో హోరెత్తుతున్న వీధులు

గతంలో వివాహ శుభకార్యాలకు మాత్రమే రిక్షా పై మైక్ తో పాటలు వేసుకుని డ్యాన్సులు చేసుకుంటూ నూతన వధూవరులను ఊరేగించేవారు. ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి పలికారు. నూతన వధూవరుల ఊరేగింపు కార్యక్రమంలో డీజే లేకుండా ఊరేగింపు లేకుండా పోయింది. డిజె శబ్దాలతో ఆ ప్రాంతం అంతా భూమి కనిపిస్తున్నట్లు మాదిరిగా మారడంతో పాటు అక్కడ ఉన్న వారి గుండెలలో ధన్ దన్ మంటూ పెద్దపెద్ద శబ్దాలు వస్తున్నాయి. పేద, మధ్యతరగతి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ డీజే వాడుతున్నారు. డీజే శబ్దాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డీజే సంగీతంతో అనారోగ్యం .. డాక్టర్ రాపోలు రఘునందన్, ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు



మనం పొద్దున లేచిన దగ్గర నుండి పడుకునే వరకు ఎన్నో కాలుష్యాల మధ్య బ్రతుకుతున్నాం. ఆహారం కాలుష్యం, వాతావరణ కాలుష్యాలకు తోడు శబ్ద కాలుష్యం చేరింది. కొన్ని సంగీతాలు అనగా మెలోడీ పాటలు, భక్తి గీతాలు మనిషి ఆరోగ్యానికి హాయిగా ఉంటే డీజే సంగీతం అనారోగ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. డీజే శబ్ద కాలుష్యంతో చిన్నారులలో మొదటగా చెవుడు ఆ తర్వాత జ్ఞాపక శక్తి, ఏకాగ్రత తగ్గుతుంది. దీంతో వారు చదువుపై దృష్టి సారించలేరు. 45 నుండి 50 సంవత్సరాలు దాటిన వారిలో గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సంగీతం శృతి మించితే అనారోగ్య పాలవుతారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత వెస్టర్న్ మ్యూజిక్ కు అలవాటు పడిందన్నారు. యుక్త వయసులో డీజే సంగీతం వినసొంపుగా ఉన్న భవిష్యత్తులో ఎన్నో అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

పాలరైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోగల మదర్‌డెయిరీ, విజయ డైరీలలోని పాల సెంటర్లకు పాలు పోస్తున్న రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం ఇన్‌వార్డులో, మదర్‌డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు మేనేజర్ పంచెద్దుల దశరథకు సీపీఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల మదర్‌డెయిరీ, విజయడైరీలకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అధిక సంఖ్యలో పాల ఉత్పత్తి పెంచి ఈ సెంటర్లకు పాలు సరఫరా చేస్తున్నారన్నారు. నెలలో రెండు పర్యాయాలు ఇవ్వాల్సి ఉండగా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. మార్చి 1 వ తేదీన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పాల ఉత్పత్తిదారుల రైతుల మహాసభ యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెంలో జరిగి ందన్నారు. సుమారు 300 మంది రైతులు హాజర య్యారన్నారు. ఈ మహాసభలో మదర్‌డెయిరీ, విజయ డెయిరీలో అవకతవకలు ,ఇబ్బందులు పెడుతున్న విషయాలపై మహాసభలో రైతులు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ దృష్టికి తీసుకొచ్చారు. పదేండ్లుగా రైతులు పాలఉత్పత్తిదారుల సమస్యల కోసం సంఘాలు ఏర్పాటు చేసి కొల్లూరు రాజయ్య, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.పైన పేర్కొన్న రెండు పాలడెయిరీలు 4-5 మాసాల నుండి రైతులకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. రైతులకు రావాల్సిన బోనస్‌లు చెల్లించడం లేదన్నారు. లీటర్ పాలధర తగ్గించారన్నారు.పాల ఉత్పత్తిదారులకు డైరీలు పాలకవర్గాలు వడ్డీ లేకుండా పాడిగేదెలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇవ్వాలి సబ్సిడీపై దాణా సరఫరా చేయాలన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి పెండింగ్‌బిల్లులు రైతులకు ఇవ్వాలని రూ.50 కోట్లు విడుదల చేస్తానని ప్రకటించారని,వెంటనే రైతుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 4 రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిందని ప్రస్తుత ప్రభుత్వమూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, జిల్లా సమితి సభ్యులు చిగురుల లింగం, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దేవి యాదగిరి పాల్గొన్నారు.

శ్రమదానంతో రోడ్లు మరమ్మతులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీలోని కొన్ని వార్డుల వీధులలో అంతర్గత సీసీ రోడ్లు వేసి కొన్ని వీధులలో రోడ్ల పనులు పూర్తి చేయకుండా వదిలివేయడతో వేసిన రోడ్ల ఎత్తు పెరిగిపోయి. వేయని రోడ్డు ఎత్తు తగ్గడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హిల్ కాలనీలో ఆ మార్గం గుండా స్కూల్‌కి పిల్లలు వెళ్లాలన్న, పోస్ట్ ఆఫీస్‌కు, ఆలయానికి వెళ్లాలన్నా బస్సు కోసం బస్ స్టాప్ కి వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి కావడం అది కాస్తా పాడై పోవడంతో ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కాలనీ అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత కొన్ని ప్రధాన రహదారులు, కూడళ్ళ వెంట ఉన్న పొడవైన, పెద్ద గుంతలు పూడ్చటంలో మున్సిపల్ సిబ్బంది, సదరు కాంట్రాక్టరు నాడు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో ఇప్పుడు స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు . రాత్రి పూట, వాహనదారులు, పాదచారులు రోడ్ల వెంబడి వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అనిభయపడుతున్నారు. స్థానికులు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా అప్పుడు, ఇప్పుడు అని కాలయాపన చేస్తున్నారేకాని పని మాత్రం జరగటం లేదు. అసలు ఒక బ్లాక్‌లో రోడ్డు పూర్తయిన వెంటనే ఆ ఖాళీ ప్రదేశాలలో, సందులలో వెంటనే ప్రమాదాలు జరగకుండా మట్టితో నింపటం జరుగుతుంది. కానీ అలాంటి ప్రయత్నాలు ఇప్పటివరకు కొనసాగించక పోవటం శోచనీయం. ఇక ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లే సమయంలో అనేక సార్లు కింద పడి గాయాల పాలవటం బండ్లు చెడిపోవడం వంటి సందర్భాలు అనేకం. దీనితో పాదాచారులు, వాహనచోదకులు, పడుతున్న ఇబ్బందులను గుర్తించినస్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పే బ్యాక్ సొసైటీకి చెందిన మోసెస్, పుల్లారావు, రామదాసు, పెంచలరాజు, నకులరావు, వీరబాబు , తమ సొంత ఖర్చులతో వీరు రామకృష్ణ సహకారంతో సోమవారం దెబ్బతిన్న రెండు ప్రధాన కూడళ్ల లోస్వచ్ఛందంగా మొరం పోసి శ్రమదానం చేశారు దీనితో స్థానికులు వారిని అభినందించారు.



సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు మృతి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు అలుగూరి వరలక్ష్మి(78) అనారో గ్యంతో సోమవారం మృతి చెందారు. పార్టీ నాయ కులు దేవరం వెంకటరెడ్డి ఆమె భౌతికాయాన్ని సందర్శించి పార్టీ జండాను కప్పి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మృతురాలు వరలక్ష్మి కుటుంబానికి పోరాటాల చరిత్ర కలిగి వుందని కొనియాడారు. ఆమె మామ అలుగూరి వీరనారా యణ పేదల పక్షాన నిరంతరం ప నిచేశారని చెప్పారు. నాటి జమీం దారి వ్యతిరేక పోరాటంలో పాల్గొని అనేక నిర్బందాలకు గురైయ్యా రని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు వారి కుటుంబం పార్టీకి అంకితమై పని చేస్తున్నారని తెలి పారు.అలుగూరి కుటుంబం చివరి వరకు కరుడు కట్టిన కమ్యూనిష్టులుగా నిలిచి మంచి పేరు ను సంపాదించుకున్నారని గుర్తు చే శారు. వరలక్ష్మి మృతి పార్టీ ప్రజా సంఘాల కు తీరని లోటని ఆవేద న వ్యక్తం చేశారు.వారి కుటుంబా నికి సానుభూతి తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కా ర్యదర్శులు కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్,మహిళా సంఘం నాయకు రాలు వుప్పుల పిచ్చమ్మ, మృతు రాలి కుమారులు అలుగూరి నా రాయణ, అలుగూరి హరినాద్ బాబు,అలుగూరి గిరిబాబు,అల్లు డు మహేష్, గణేష్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 8వ తేదీన హుజూర్‌నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలో జరగబోతున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ సూచించారు సోమవారం న్యాయవాదులతో పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి సూర్యాపేట జిల్లాలో హుజూర్ నగర్ మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేయడం గర్వకారణమని అదే వరవడిని వచ్చే లోక్ అదాలత్ లో కూడా కొనసాగించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం లభిస్తుందని కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గిపోతుందని ఆయన తెలిపారు. పోలీసులు న్యాయవాదులు కక్షిదారులను చైతన్యవంతులను చేసి అధిక సంఖ్యలో కేసులు రాజీ కావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాసుల రేణుకా దేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, రమణారెడ్డి, నారాయణరెడ్డి, వట్టికూటి అంజయ్య, గొట్టే ప్రశాంత్, కొట్టు సురేష్, కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ రాఘవరావు, ప్రదీప్తి, సంధ్య, వెంకట్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, భానోతు శ్రీను నాయక్, హుజూర్ నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల పాల్గొన్నారు.

స్ఫూర్తి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశ వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణ కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులు వార్షిక పరీక్షల కొరకు శ్రద్ధతో చదివి, మంచిగా రాసి మంచి ఫలితాలు పొందాలని, ఉన్నత చదువులు చదివి ఉత్తమమైన భవిష్యత్తుని నిర్మించుకోవాలని, భవిష్యత్తులో సన్మార్గంలో ఇతరులకు వీలైనంతగా సహాయం చేయాలని తమకు సహాయం చేసిన వారిని ఎన్నటికీ మరువ వద్దని, తల్లిదండ్రులను గౌరవించాలి, వారికి సమాజంలో మంచి పేరు తేవాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, క్రమశిక్షణతో సద్గుణ నడవడికతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో నృత్య ,నాటిక ప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ గౌడ్ కళాశాల యాజమాన్య బృందం మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజు ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం అధ్యాపకులు బ్రహ్మచారి, శ్వేత, గణేష్, సంధ్య, నర్సింహ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎండీసీ చైర్మెన్ మాతృమూర్తికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్ఎండీసీ చైర్మెన్ బోల్ల వెంకటరెడ్డి మాతృమూర్తి చేతన్ హాస్పిటల్‌లో మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గుర్తు చేసుకున్నారు...

- పాతిక సంవత్సరాల తర్వాత కలుసుకున్న పాత మిత్రులు..!
- యాద్గార్పల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!!

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఓనమాలు నేర్చుకున్న దగ్గర నుండి పదవ తరగతి వరకు వారంతా కలిసి చదువుకున్న మిత్రులు.... పై చదువులు... జీవన ఉపాధి అంటూ ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.....తమ అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు తిరిగి పాతిక సంవత్సరాలు తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు..,.ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు... తమకు విద్య బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు.. ఆనందోత్సవాల మధ్య పాతికేళ్ళు వెనక్కి వెళ్లి.... ఆనాటి రోజులను గుర్తు చేసుకుని ఆనందపారవశ్యంలో మునిగితేలారు... ఈ అహ్లాదకర సంఘటన సోమవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి హైస్కూల్లో కనిపించి, కనువిందు చేసింది. 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దురదూర ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోట ఏకమై తమ పాత జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిక్షపతి, నాగార్జునరెడ్డి, కవితసుహాసిని లను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో విందు భోజనాలతో ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ కార్యకంలో విద్యార్థులు పిచ్చమ్మ, పద్మ, వాని, సంధ్య ప్రణీత, సోములమ్మ శ్రీదేవి, మటయ్య టీ సైదులు, ఎం సైదులు,నక్క ప్రసాద్,రవి,నాగేందర్,ప్రభాకర్, నాగయ్య, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌వి మోడల్ హై స్కూల్ లో సోమవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లావూరి బాలు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్య ను అభ్యసించాలని, మంచి మార్గంలో నడవాలని, అత్యున్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ చదువే అన్నిటికంటే విలువైనదని, మీ అందరి భవిష్యత్తు బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు త్రిపురారం మండల విద్యాధికారి రవి నాయక్, గోపి భాస్కర్ రెడ్డి, కుందూరు సైదిరెడ్డి, వీరవెల్లి శ్రీనివాస్, సుధాకర్ శ్రీలక్ష్మి, రమేష్, సాంబయ్య లతోపాటు ఎస్ వి మోడల్ హై స్కూల్ డైరెక్టర్ విశాలాక్ష్మి ఇన్చార్జి నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

నవతెలంగాన-చిట్యాల



మండలం లోని వెలిమినేడు గ్రామంలో అంగ న్వాడి 2,5 కేంద్రాలలో పోషణ మాసం నిర్వ హించారు..ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అండాలు, ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారీజాత, ఆయాలు జి లక్ష్మమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ పై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని కన్నారెడ్డికుంట తండ గ్రామపంచాయతీలో నిర్వహించిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిసలు కావద్దని,తల్లిదండ్రులకు భారం కావద్దన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, పాన్ మసాలా, గుట్కా, సారా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కేతిరెడ్డి మంగ, ఏఎన్ఎం మేడే ఝాన్సీ, ప్రవళిక సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు,గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు,మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ,నెమ్మాది స్రవంతి పోతరాజు శిరీష,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చండూరు జాతర

నవతెలంగాణ- చండూరు



మార్చి 4 నుండి 9 వరకు చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరగనుంది. స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలను ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎడ్ల బండి) మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా చండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీభూ,నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మెన్ రావిరాల నగేష్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రోజురోజుకు పెరుగుతున్న ఎండిన పంట పొలాలు

నవతెలంగాణ-రాజపేట



బోర్లపై, వర్షాలపై ఆధారపడ్డ రాజపేట మండలంలోని ఎండిన పంట పొలాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతూ రైతన్నల కుటుంబాల ఆందోళనకు, అన్నిటికీ కారణం అవుతున్నాయని మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, కో కన్వీనర్ కాయితి బాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం రాజపేట మండల కేంద్రపరిధిలో దార్ల శ్రీనివాస్ అనే రైతు అంకతి శ్రీనివాస్‌కు చెందిన 5 ఎకరాల పొలంను కౌలుకు తీసుకొని మూడెకరాల్లో వరి నాటు వేయగా రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతూ బోర్ల నుండి నీరు రాకపోవడంతో పొలం ఎండిపోయిందని వివరించారు. పరిస్థితిపై ఆందోళన చెందుతూ రోదిస్తున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ ప్రకారం 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరందివ్వాలని గొలుసు కట్టు చెరువులన్ని నీటితో నింపాలని డిమాండ్ చేశారు. పొట్టిమర్రి ద్వారా ముందుకు వెళుతున్న నీటిని రాజపేట మండలంలోని రైతులకు అక్కరకు వచ్చేలా మళ్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రులు వెంటనే మండలాన్ని సందర్శించి కరువు మండలంగా ప్రకటించాలని పశువులకు ఉచితగ్రాసం, నీటి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజపేట మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, కోకన్వీనర్ కాయితీ బాలరెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేశ, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, బీజేపీ మండల నాయకులు చిగుళ్లబీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, సందిల భాస్కర్‌గౌడ్ తదితరులు రైతు దార్ల శ్రీనివాస్ పంట పొలాన్ని పరిశీలించి రైతును ఓదార్చారు.